# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

తేది.25-08-2018.

టూ
ది బ్యూరో ఇంచార్జ్,
ఆంధ్రజ్యోతి దినపత్రిక,
విజయవాడ.

ది.25.08.2018న విజయవాడ సిటీ కొన్ని ప్రముఖ దినపత్రికలో **ఖాకీచకులు** మహిళా కానిస్టేబుళ్ళకే రక్షణ కరువు, అసభ్య ప్రవర్తనతో ఇబ్బంది, పొరపాట్లు తేకపోయిని మెమోలు, అసిస్టెంట్ రైటర్ వేధింపులు తట్టుకోలేక ఫిర్యాదు, కమ్యూనిస్టు నేలను ఆశ్రయించిన బాధితులు అంటు ఇచ్చిన ప్రకటనలు వాస్తవాలు కాదని తెలియజేస్తున్నాము.

నగర మహిళా పోలీసులు సిబ్బంది ప్రతి నిత్యం ఎన్నో మానసిక మరియు శారీరక వత్తిడులను ఎదుర్కొంటూ ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం, నేరాలను నిరోధించేందుకు, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కోసం అలాగే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటారు. సమాజంలో ప్రతీరోజూ జరుగుతున్న సంఘటనలు గమనిస్తే పోలీసు విధి నిర్వహణ ఎంత కష్టతరంగా మారిందో మహిళా పోలీసులు ఎలాంటి ప్రమాదాలు ఎదుర్కోవలసి వస్తోందో అర్థం అవుతుంది. పోలీసు అధికారులు మరియు మహిళా పోలీస్ సిబ్బందిపై అధికమైన పని ఒత్తిడి వున్నప్పటికీ సమర్ధవంతంగా కష్టపడి విధులు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా కర్తవ్య దీక్షతో నిరంతరం పని చేస్తున్నారు.

మీ దిన పత్రికలో వచ్చిన ప్రకటనపై విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు స్పందించి ప్రస్తుతం అమలులో ఉన్న **ఇంటర్నల్ కంప్లెయింట్స్ కమిటీ అండర్ ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్‌మెంట్ యట్ వర్క్ ప్లేస్** కమిటీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో విచారణ చేపట్టడం జరిగింది. ఈ విచారణలో సదరు పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న మహిళా సిబ్బందిని మరియు ఇదర సిబ్బందిని విచారించగా తమకు ఎటువంటి సమస్యలు లేవని మమ్మల్ని ఎవరూ వేధించలేదని తాము ఎటువంటి రాజకీయ పార్టీవారికి చెప్పలేదని చెప్పడం జరిగింది.

కమిటీ విచారణనే కాకుండా ఇంచార్జ్ ఎ.డి.సి.పి శ్రీ నవాబ్ జాన్ గారిని పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు గారు శాఖపరమైన దర్యాప్తు చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిలోని నిజానిజాలను సేకరించి దానిక గల కారకులపైన శాఖాపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందిన తెలియజేస్తున్నాము.

మీరు ప్రచురించిన వార్త ప్రజల్లో చెడు సంకేతాలు తీసుకువెళ్ళడంతో పాటు ముఖ్యంగా నగర పోలీసు శాఖలో సంతృప్తికరంగా విధి నిర్వహణ చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందిలో నిర్లిప్తత ఏర్పడి తద్వారా క్రమశిక్షణా రాహిత్యం కలిగే ఆస్కారం ఉంటుంది. అలాగే పోలీసు కుటుంబాల్లో ఒక విధమైన అభద్రతా భావం కలుగుతుంది. దీని ప్రభావం ప్రజలకు పోలీసులు అందించే సేవలపట్ల అసంతృప్తి కలిగే ఆస్కారం ఉంది.

ఇటువంటి ఊహాజనిత వార్తలు మరియు ధ్రువీకరించని అంశాలు మీ పత్రికలో ప్రచురించడం గర్హనీయం. ఇటువంటి వార్తలు వలన సామాన్య ప్రజలపై ముఖ్యంగా మహిళా పోలీసు సిబ్బందిపై ప్రభావం చూపిస్తాయి. వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని, పోలీసు ఉన్నతాధికారులను వివరణ అడిగి పూర్తిగా విశ్లేషించి వార్తను ప్రచురించాలని పోలీస్ శాఖ భావిస్తుంది. పైన పేర్కొన్న విషయాలను మీ పత్రిక ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాము.

పోలీస్ కమీషనర్
విజయవాడ సిటీ.